



# ఘనంగా జ్యోత్స్న సీమంతం

వనం నాగయ్య, కెరటం న్యూస్

సోమ జ్యోత్స్న సీమంతం వేడుక ఆదివారం ఖమ్మంలోని స్వాతి రెసిడెన్సీలో ఘనంగా అంగరంగ వైభవంగా ఆనందోత్సాహాల మధ్య సందడిగా జరిగింది. భర్త సోమ సిద్ధు, అమ్మానాన్న చేకూరి సునిత, సత్యనారాయణ, అన్నయ్య చేకూరి హిమకర్, చెల్లి హారిక, అత్తయ్య సోమ లక్ష్మీ, గౌతమ్, శృతి, బంధుమిత్రుల సమక్షంలో జ్యోత్స్న సీమంతం వేడుక సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆత్మీయుల ఆశీస్సుల మధ్య సందడిగా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా



ఉన్నాయి.. ఖమ్మం నగరంలోని స్వాతి రెసిడెన్సీలో జ్యోత్స్న సీమంతం వేడుక ఆదివారం ఘనంగా, ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. బంధుమిత్రులు, ఆత్మీయులు, అపార్ట్‌మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోత్స్నకు శు భాకాంక్షలు, ఆశీస్సులు అందజేశారు. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన సీమంత వేడుకలో జ్యోత్స్నను ప్రత్యేకంగా అలంకరించి, పూలు, పసుపు కుంకుమలతో మంగళకరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. బంధుమిత్రుల ఆత్మీయ పలకరింపులు,



ఆనందోత్సాహాలతో స్వాతి రెసిడెన్సీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ వాసులు కొత్తపల్లి కనకయ్య, పద్మ దంపతులు, రాగి సుధాకర్, పద్మజ దంపతులు, ఆకారపు చారి, కల్యాణి దంపతులు, మల్లెంపాటి రమాదేవి, బొడ్డు మహేశ్వరి, వనం నాగమణి, కొత్తపల్లి పద్మావతి, వట్టికూటి మంజుల, పద్మజ, తదితరులు పాల్గొని జ్యోత్స్నను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు కలిసి సంతోషాన్ని పంచుకోవడంతో వేడుక సందడిగా సాగింది. జ్యోత్స్నకు సుఖసంతోషాలతో కూడిన మాతృత్వం కలగాలని, పండంటి బిడ్డతో కుటుంబంలో మరింత ఆనందం వెల్లివిరియాలని ఈ సందర్భం గా బంధు మిత్రులు ఆకాంక్షిం చారు. ఈ సీమంతం వేడుక కుటుంబ సభ్యులు, ఆత్మీయులకు మధురమైన జ్ఞాపకంగా నిలిచింది.

**జ్యోత్స్న సీమంతం వేడుక**

**వెన్నెలలా విరిసిన జ్యోత్స్న నవ్వులు, వసంతాలై పరిమళించిన ఆత్మీయ పలుకులు.. మాతృత్వపు మధురిమను మోసుకొస్తూ, మమతల మల్లెలు పూసే వేళ ఇది..! పసుపు కుంకుమల పరిమళంలో,**

**పూల జడల సోయగంలో, ఆనందాల హరివిల్లై మెరిసిన వేళ.. జ్యోత్స్న సీమంతం వేడుక మధుర వేళ!**

**బంధువుల ఆశీస్సులు..మిత్రుల ఆత్మీయతలు..**

**అపార్ట్‌మెంట్ వాసుల అనురాగాలు..**

**అన్నీ కలిసిన వేళస్వాతి రెసిడెన్సీ అంతా సంతోషాల పందిరై వెలిసింది!**

**చిట్టి పాదాల చప్పుళ్ల కోసం,**

**చిన్ని నవ్వుల సందడి కోసం,**

**కొత్త బంధం కోసం ఎదురుచూస్తూ..**

**జ్యోత్స్న జీవితంలోమరో అందమైన అధ్యాయం మొదలైంది!**

**జ్యోత్స్న ఒడిలోకి రాబోయే బుజ్జాయి ఆనందాల చిరునవ్వులు పంచాలని, ఆ కుటుంబంలో ఎల్లప్పుడూ సిరిసంపదలు, సంతోషాలు వెల్లివిరియాల నిమనసారా కోరుకుంటూ..**